క్లుప్తంగా

భూసమస్యలు పరిష్కరించాలి



సిరికొండ: భూభారతి ద్వారా కాలయాపన చేయకుండా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. సిరికొండలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ రవీందర్‌రావుకు వారు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సిరికొండ 532, గడ్కోల్‌లో 101, 102, హుస్సేన్‌నగర్‌లో 836 సర్వే నెంబర్‌లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. నేతలు దామోదర్, కిషోర్, లింబాద్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్‌రూరల్: ఒకటో డివిజన్ ఖానాపూర్‌లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం రూరల్ డివిజన్ ప్రెసిడెంట్ కోర్వ రాజేంద్రప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజలింగం, నర్సారెడ్డి, సాయన్న, మోహన్, వడ్ల గంగామోహన్, కోర్వ గంగాప్రతాప్, రాజు, వేముల లింగన్న, వేముల రవి ఉన్నారు.

గడ్కోల్, రావుట్లలో..



సిరికొండ: గడ్కోల్, రావుట్ల గ్రామాల్లో బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. గడ్కోల్‌లో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, భానుచందర్, మల్లేష్ యాదవ్, అఖిల్, రావుట్లలో డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, డీలర్ రమేష్, ప్రసాద్, రమేష్, దాసు, భాస్కర్, నాని, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో..



మోపాల్: న్యాల్‌కల్‌లో 13 మంది బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచి గంగాప్రసాద్ మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందిన 13 మంది బాధితులకు రూ.5.75 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు.

చీటింగ్ కేసు నమోదు చేయండి

నిజామాబాద్ అర్బన్: నగరంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓ ప్రైవేటు పాఠశాలపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా సంస్థ సీబీఎస్‌ఈ పేరిట అనుమతి లేకుండానే అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు.

'తెలుగు భాషను కాపాడుకుందాం'

నిజామాబాద్ రూరల్: తెలుగు భాషను కాపాడుకోవాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. గురువారం వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పర భాష వ్యామోహం నుంచి బయట పడాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో బోధన తెలుగులోనే జరగాలన్నారు. వేముల శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,500	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	90,002	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	18	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	100	140	చామగడ్డ	30	50
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	70
పుదీనా	70	100	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

-సుభాష్‌నగర్

అసంపూర్తిగా 'డబుల్' ఇళ్లు

- నిధులు లేక నిలిచిన పనులు
- పట్టించుకోని ప్రభుత్వం



బేస్‌మెంట్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు



సిరికొండలో పూర్తి కాని డబుల్ బెడ్ రూం ఇళ్లు

సిరికొండ: మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా మిగిలాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను కేటాయించకపోవడంతో మొండి గోడలకే పరిమితమయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మండల కేంద్రంలో 50 డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయించారు. జీ ప్లస్ వన్ స్థాయిలో ఇళ్లను నిర్మించేలా పనులు చేపట్టారు. 50 ఇళ్లలో 30 ఇళ్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరాయి. మరో ఇరవై ఇళ్ల పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రాంగణం బేస్‌మెంట్లలో పిచ్చి మొక్కలు మొలిచి పల్లె ప్రకృతి వనంను తలపిస్తున్నాయి. పిల్లర్ల ఇనుప చువ్వలు తుప్పు పడుతున్నాయి. బోరు ధ్వంసమైంది. ఇళ్ల నిర్మాణం కోసం డంప్ చేసిన ఇసుక చోరీకి గురవుతోంది. త్వరగా వాటి పనులను పునరుద్ధరించకపోతే శిథిలావస్థకు చేరే ప్రమాదం నెలకొంది. ప్రభుత్వాల తీరుతో పేదోడి సొంత ఇంటి కల నెరవేరేలా కనపడటం లేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించకపోవడంతో చివరి దశకు చేరిన ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వాటికి సరిపడా నిధులను కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేయాలని గ్రామానికి చెందిన పేదలు కోరుతున్నారు.



ధ్వంసమైన బోరు

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

డిచ్‌పల్లి: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి(ఆర్‌వోఆర్) చట్టం అమలు చేస్తోందని, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని తమ భూసమస్యలు పరిష్కరించుకోవాలని డిచ్‌పల్లి తహసీల్దార్ కె.సతీష్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ శ్రీకాంత్ సూచించారు. గురువారం మండలంలోని మెంట్రాజ్‌పల్లి, మిట్టపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. మెంట్రాజ్‌పల్లిలో 315, మిట్టపల్లిలో 92 దరఖాస్తులు వచ్చాయి. ఆర్‌ఐలు సంతోష్, భూపతి ప్రభు, రెవెన్యూ సిబ్బంది ఎండీ షఫీయుద్దీన్, శ్రీదేవి, సూర్య, సతీష్, భాగ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, చింత శ్రీనివాస్‌రెడ్డి, ధర్మాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సతీష్‌రెడ్డి

విధుల నుంచి తప్పించాలి

నిజామాబాద్ అర్బన్: హాస్టల్ వార్డెన్ స్వామిని విధుల నుంచి తప్పించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. గతంలో స్వామి బోధన్ బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంలో వార్డెన్‌గా విధులు నిర్వర్తించాడని.. ఆ సమయంలో విద్యార్థుల మధ్య గొడవలు జరగగా ఓ విద్యార్థి మరణించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్వామిని సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విచారణ పూర్తికాకుండానే స్వామి జిల్లా కేంద్రంలోని బీసీ వసతి గృహానికి వార్డెన్‌గా బాధ్యతలు తీసుకోవడం సరైనది కాదన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



మొక్క నాటి నీరు పెడుతున్న జడ్జి భరత లక్ష్మి

నిజామాబాద్ లీగల్: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని నిజామాబాద్ జిల్లా కోర్టు జడ్జి జీవీఎస్ భరత లక్ష్మి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. మహిళ కోర్టు జడ్జి హరిణి, కుటుంబ కోర్టు జడ్జి ఆశాలత, సెకండ్ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీనివాస్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఉదయభాస్కర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి గోపికృష్ణ, మొదటి అదనపు కోర్టు జడ్జి కుష్బు ఉపాధ్యాయి, బార్ అసోసియేషన్ కార్యదర్శి మాణిక్‌రాజ్, ఉపాధ్యక్షుడు దిలీప్ పాల్గొన్నారు.

ఇంటి ముందు మొక్కలు పెంచాలి



కాలూరు మినీ ట్యాంక్‌బండ్ వద్ద కమిషనర్ దిలీప్

నిజామాబాద్ సిటీ: ప్రతి ఒక్కరు తమ ఇంటిముందు మొక్కలను పెంచాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. గురువారం కార్పొరేషన్ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు చోట్ల మొక్కలు నాటారు. రామర్తి చెరువు పార్కును పర్యవేక్షించారు. నగరంలో ప్రతీ ఇంటి ముందు మొక్కలను పెంచేలా ప్రోత్సహించాలని మెప్మా సిబ్బందికి సూచించారు. అనంతరం నగరానికి తాగునీటిని సరఫరా చేసే అలీసాగర్ ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలించారు. ఇంజినీరింగ్ ఈఈ మురళీమోహన్ రెడ్డి, డీఈ ముస్తాక్ అహ్మద్, సీహెచ్ సుదర్శన్ రెడ్డి, ఏఈ పావని, షాదుల్లా, ఇనాయత్ కరీం, ఏఎంసీ జయకుమార్, సూపర్‌వైజర్ సాజిద్ అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రశాంత్, షాదుల్లా పాల్గొన్నారు.



స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: ప్లాస్టిక్ రహిత సమాజంలో భాగస్వాములు కావాలని స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా సహ సంయోజక్ రాజేష్ మంతెన పేర్కొన్నారు. స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లో మొక్కలు నాటారు. ప్రతినిధులు తేజస్వికుమార్, పొందుర్తి ఉదయ్‌కుమార్, సుగుణాకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మోపాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నారులు మొక్కలు నాటారు.



మొక్కలను బహూకరిస్తున్న బ్రహ్మకుమారీలు

నిజామాబాద్‌రూరల్: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని బ్రహ్మకుమారి పీకే సునీత బెహన్‌జీ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బ్రహ్మ కుమారీస్ నిజామాబాద్ నామ్‌దేవ్ వాడ శాఖలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మొక్కల కుండీలను బహుమతిగా భక్తులకు ఇచ్చారు. వీలున్నంత వరకు ప్లాస్టిక్ వాడకూడదని ప్రతిజ్ఞ చేయించారు.



మొక్కలు నాటుతున్న ఎన్‌జీసీ విద్యార్థులు

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్(ఎన్‌జీసీ) యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు సంతోష్, అనికేత్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మొక్కలు నాటి పర్యావరణ రక్షణకు పాటుపడాలని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిచ్‌పల్లిలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడొద్దని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సిబ్బంది రామకృష్ణ, నవీన్, గెస్ట్ ఫ్యాకల్టీ రవి కుమార్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో మొక్కలు నాటారు. ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించారు .

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	థగ్‌లైఫ్ -1.25,7.35, 10.40
స్క్రీన్-2	శ్రీశ్రీశ్రీ రాజావారు-10.40, 4.40, 10.35 - భైరవం-1.40, 7.40
స్క్రీన్-3	హౌస్‌ఫుల్-5(హిందీ)-10.30, 1.25, 4.30, 7.35, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కరాటే కిడ్ లెజెండ్స్-11.00
	మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-1.15
	భైరవం-4.45, 10.35
	భూల్ చుక్ మాఫ్(హిందీ)- 7.55
స్క్రీన్-2	హౌస్‌ఫుల్-5(హిందీ)-9.40, 3.40, 7.10, 10.40
	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.10
స్క్రీన్-3	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-11.30
	బద్మాషులు-2.00 ,థగ్‌లైఫ్-4.35, 10.40
	పాడేరు 12 మైలు-8.00
స్క్రీన్-4	మిషన్ 007-11.05
	హౌస్‌ఫుల్-5బీ(హిందీ)-1.40
	శ్రీశ్రీశ్రీ రాజావారు-5.10, 10.45
	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-8.15

లలితామహల్ భైరవం దేవి శ్రీశ్రీశ్రీ రాజావారు

నటరాజ్ హౌస్‌ఫుల్-5(హిందీ) విజయ్ థగ్‌లైఫ్

చెక్‌డ్యాం పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

మోపాల్: చెక్‌డ్యాం పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ఎస్‌ఈ రామారావు సూచించారు. గురువారం తాడెంలో చేపడుతున్న చెక్‌డ్యాం పనులు, మంచిప్ప ప్రాజెక్టులో భాగంగా రెండు చెరువులు, ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మంచిప్ప పెద్దచెరువు కట్ట బలోపేతానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. ప్రాజెక్టు పనులు ఎంత వరకు పూర్తయ్యాయని, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయని డీఈ బాలరాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. తాడెం వద్ద నిజాంసాగర్ కెనాల్ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఈఈ భానుప్రకాశ్, ఏఈ శ్రీనివాస్, నర్సయ్య, కాంట్రాక్టర్లున్నారు.



తాడెంలో చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న ఎస్‌ఈ

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

నిజామాబాద్‌రూరల్: సారంగాపూర్‌లోని అభయ ఆంజనేయ స్వామి, గణపతి, నవగ్రహ, నాగదేవత, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు గురువారం అర్చకులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు.

నేడు హంపి పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన

సారంగాపూర్‌లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి, గణపతి, నవగ్రహ, నాగదేవత, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీవిద్యారణ్యభారతీ స్వామి శుక్రవారం హాజరవుతారని తెలిపారు. అదే విధంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, ముఖ్యఅతిథులుగా రానున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: తాటిపల్లి, కొండాపూర్, గోప్యతండా కాశీవాడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. తాటిపల్లిలో బన్నాజీ, అంబర్‌సింగ్, కొండాపూర్‌లో బుచ్చన్న, జగన్, శ్రీధర్, చంద్రాగౌడ్, ఫారూఖ్, ఎల్లయ్య, గోప్య తండాలో సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: పడకల్‌లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు విఠల్, ఉపాధ్యక్షుడు బోండ్ల అరుణ్, నాయకులు ప్రసాద్, ప్రదీప్, పాల్గొన్నారు.

నేటి చిత్రం



నీటి నిలువ.. దోమలకు నెలవు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ముబారక్‌నగర్ ప్రాంతంలోని పెద్దమ్మ తల్లి టెంపుల్ రోడ్డులో నివాస గృహాల మధ్య కురిసిన వర్షపు నీరు చాలా రోజులుగా నిల్వ ఉంది. దీంతో దోమల బెడద ఎక్కువైంది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి నిలువ నీటిని తొలగించి, దోమల బెడద లేకుండా చూడాలని కోరుతున్నాం.

– గద్దల రమేష్, ముబారక్‌నగర్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

మూడు నెలల కోటా.. గంటల తరబడి నిరీక్షణ



గూపన్‌పల్లిలో రేషన్‌షాపు వద్ద సంచులను క్యూలైన్‌లో పెట్టి కూర్చున్న లబ్ధిదారులు

ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం మొత్తాన్ని జూన్ నెలలోనే ఇస్తుండటంతో గురువారం నగరంలోని రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉన్నారు. కొంత మంది క్యూలో నిలుచోలేక వారి వద్ద ఉన్న సంచులను క్యూలో పెట్టి పక్కన కూర్చున్నారు. రేషన్ దుకాణాల వద్ద నిలుచోలేకపోతున్నామని, టోకెన్లు ఇచ్చి నిర్దేశిత సమయానికి రేషన్ ఇచ్చేలా ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

నిజామాబాద్ సిటీ: బక్రీద్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, ఆయా కాలనీల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆదేశించారు. గురువారం బల్దియా కార్యాలయంలో ఏఎంసీ జయకుమార్, సానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 7, 8, 9 తేదీల్లో నగరంలో బక్రీద్ పండుగ నిర్వహించుకుంటున్నారని తెలిపారు. పశువుల వధ తర్వాత వెలువడే వ్యర్థాలను వెంట వెంటనే తొలగించాలని ఆదేశించారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్

నరసయ్య ఆశయాలు కొనసాగించాలి

నిజామాబాద్ సిటీ: వామపక్ష నేత నాయక్‌వాడి నర్సయ్య ఆశయాలను కొనసాగించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో నాయక్‌వాడీ నర్సయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. న్యూ డెమోక్రసీ పార్టీ తరఫున అర్సపల్లిలో ఎన్నో ప్రజా ఉద్యమాలు ఆయన ముందుండి నడిపించారన్నారు. రాజకీయ నాయకుడిగా అర్సపల్లి అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. నిజాంసాగర్ ఉద్యమం, సింగూరు నీళ్లను ఇందూరుకు తీసుకువచ్చే ఉద్యమం, సారంగపూర్ చక్కెర కర్మాగారం పునరుద్ధరణ కోసం జరిగే పోరాటాల్లో ముందున్నాడని గుర్తు చేశారు. నాయకులు ఆకుల పాపయ్య, పృథ్వీరాజ్, సిర్ప నాగయ్య, సిర్పూర్ గంగారెడ్డి, గోపాల్, సాయిలు, దిగంబర్, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి

స్పందించారు.. తొలగించారు

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్ సిటీ: 'రోడ్డుపైనే చెత్త.. పడకేసిన పారిశుద్ధ్యం' పేరుతో సాక్షిలో వచ్చిన కథనానికి మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ వెంటనే స్పందించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీధిలో చెత్తలేకుండా చూడాలని సర్కిల్-1 సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కుమార్‌కు ఆదేశాలు జారీచేశారు. దాంతో వెంటనే పారిశుద్ధ్య సిబ్బంది పనులు ప్రారంభించారు. ఉదయమే ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బంది వెళ్లి పరిసరాలు శుభ్రం చేశారు. 20 రోజులుగా ఉన్న సమస్య వెంటనే పరిష్కారం కావడంతో 'సాక్షి'కి, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.



చెత్త తొలగిస్తున్న కార్మికులు